# ★ మనసులు మారినా ....

ఇచ్ఛాపురపు జగన్నాథరావ్

వసందంగా ఆమేడపైన గదిలో సంజచాయలు అలముకొన్నాయ్. అందంగా ఒళ్లువిరుస్తూ శశికళలేచింది మంచం మీదనించి ఆమె జడ లోనిమల్లెలన్నీ నలిగి మంచంమీదరాలిపోయాయ్ ఆతపం ఆమె మొఖంమీదనున్న చెమట బిందు వులలో చిన్నగా ప్రతిఫలిస్తోంది.

ఆమె నిలువబడి గదంతా కలయజూచింది.

శృంగార వల్లికలతో నిండింది అగు! రాధా కృష్ణులు అనేక శృంగార భంగిమలతో కామాన్ని రేకెత్తించే శృంగార విన్యాసాలతో చిత్రాలుగా ఉన్నారు గోడలనిండా .

ఆమె కొంచం నవ్వుకొంది!

అగరువత్తుల పొగలూ సుగంధ ధూమాలూ ఆపటాలనీ తననీపెనవేసుకొని క్రమంగా గాలిలో కలిసి పోతున్నాయ్?

మహాభక్తులూ శిష్టులూ మోక్షసాధనకీ పుణ్యా నికీ చేసుకొనే పూజాద్రవ్యాలు తనఇంట్లో ఒక వేశ్యఇంట్లో శృంగార రసాస్వాదనానంద సహా యాలు! ఎంతవిబేదం సౌఖ్యానికీ ధర్మానికి పోలి కలలో ఎంతభేదం!

ఆమె దర్శనంకోసం తహతహ లాడుతూ న్నట్టు ఎదురుచూచే నిలువుటద్దంవేపు ఆ అంద గత్తె నడచింది—అందంగా బద్ధకింగా

చీర మడతలలో చిక్కుపడ్డ మల్లెలు ఆమె పాదాలమీద పడడానికి ప్రయత్నిస్తూ దిగజారు తున్నై దీనంగా

అభ్యంగనపు టంతర సౌందర్యం సహజపు మేలి సౌందర్యానికి వన్నెలు దిద్దుతూంటే ఆమె మురిసిపోయింది అద్దంలో తన అందానికే

## 2

పరిశుభ్రంగా స్నానంచేసి ఆమె అలంకరించు కొంది తీరు బాటుగా .

ఆమె వృత్తిలో చాలాకాలంనించి వుంది కాని ఈనాడు ఆమెకి ఆపనిమీద చాలా అసహ్యంకలు గుతోంది

తనఅందంలో అంశమైనాలేని ఎంతమంది హాయిగా భర్తలలో సుఖిస్తున్నారు, వాళ్ళకి సం ఘంలో ఎంతగౌరవం? ఏరోజుకారోజు ఎవడో క్రొత్తవాడికి అమూల్యమైన తనశరీర సౌంద ర్యాన్ని అర్పించి వాడికోర్కెలకి తలఊపి— ఆత్మాభిమానం చంపుకుని, కల్లబొల్లి మొహాలు నటించి వెధవబ్రతుకు యెందుకలాగ?

మనకచీకటిని తరుముకువి వచ్చి శశికళ సౌం దర్యాన్ని ఆస్వాదించ డానికి మలయమారుతంతో పోటీపడే వెన్నెలలో కూర్చుని ఆమె ఇదంతా ఆలోచించింది మనస్సుతో వాదించుకుంది .. తనని ప్రేమించి లాలించే ప్రియుడు కావాలి! అతని కోసం ఆమె తనప్రాణాలని అర్పించ వలసినా సరే

గడియారం తొమ్మిది చూపింది భయపిస్తూ.

## 3

'అతను' వచ్చాడు

సిల్కుబట్టలతో బంగారు ఉంగరాలతో, సుగంధ ద్రవ్యాలలో అమర్చబడిన యువకుడు, తనఅందానికి ఆరాత్రికి ప్రభువూ పిశాచ ..

అతను పిల్చాడు తనకి కఠోరంగా వినిపించి ఉంటుంది 'రా' అని.

తను పలకలేదు అతనుమళ్లా అరచాడు "ఇలారా 'అని ...

గదిలో ప్రతివస్తువూ, గోడా ఆశబ్దంలో కొంత ప్రతిధ్వనింప జేసింది ఆమె హృదయం ఆ శబ్దాన్ని వేయిరెట్లుగా ప్రతిధ్వనింప జేసింది

ఆమెఅన్నది 'నేనురాను'అని...

సరసుడి శృంగారస మధుభాండం పేయి తునకలైందేమో-

అతను హూంకరించి అన్నాడు "ఎందుకు రావు?"

శశి అతనికోపానికి భయపడ్డది అడుగడుగు అతను తనదగ్గరగా వేస్తూంటే ఆమెప్రాణం అడుగడుగు దించుక పోతోంది భూమిలోకో పాతాళంలోనికో....

ఆమెభుజాలమీద అతను చెయ్యి వెయ్యకుండానే తుళ్లిపడి లేచిందామె అతని ఒడలినుండి వచ్చే సువాసనలా మెకి మరణ దేవతభీకర ముఖాగ్నిజ్వాలలలాగ కనిపించాయి ఆమె భయంతో వణక సాగింది.

అతనామెని దగ్గరగా తీసుకొనినాడు, అతని వృక్షంలాగా బొమ్మలో రాధని కృష్ణుడులాగా కాదు- క్రూరంగా.... బెబ్బులి లేడినిలాగ. కసాయి గోవునిలాగ....

ఆమె అరవబోయింది "అమ్మా" అని ధనంకోసం తన శరీరాన్ని బలి ఇచ్చిన ఆమె స్వసంరక్షణకి ఎందుకు వస్తుందని ఏ బోలు ఆమె గొంతు అపని చెయ్యలేదు...

యువకుడు ఆమెదృష్టిలో పశువు- ఆమెని ఎన్నో ముద్దులు పెట్టుకున్నాడు ఆమె శరీరపు యవ్వన సౌందర్యాన్ని రక్త పిపాసిలాగత్రాగాడు ఎంతసేపో- అతని స్వకల్పిత స్వర్గధామపు నరకంలో ఆమె తారాడింది- అతనెంతసేపో ఆమెననుభవించి నోలుతూ వెళ్ళిపోయాడు

మరునాడుదయం ఆమె లేచేసరికి ఒడలంతా నొప్పి- బాధ, అవమానపు పోటుతోకూడి... ఆ పశువు ఎంతనీచుడు!

ఆమె అనుకున్నది- అన్నదికూడా ఇక ఆ వృత్తిమానేస్తానని

## 4

మూడునెలలు మందంగా గడచి పోయాయ్

రాధా కృష్ణులకి సుగంధ దూమాదులు శశికళ ఇంట్లోకూడా పుణ్యంకోసం ఉపయోగపడ జొచ్చాయి.

సరసులు ఆమె గడప త్రొక్కడంమానేశారు కావి.

ఇంట్లో పప్పులూ బియ్యాలూ అయిపోయాయ్ కొద్దినగలు తప్పిస్తే రొఖ్ఖమూ లేదు

అందరికీ బాకీలే.

ఇంటద్దెకోసం నాయుడు నిలువ దీశాడు ఆమె కేమీ తోచలేదు.

ఇదే అదనని ముసిల్దిఅన్నది ఎవరివృత్తి వాళ్లచేసుకోవడంలో తప్పేమున్నదమ్మా? మరో నెలకోసం ఈనగలమ్మితే ఆపైన మనగతేంగాను?

శశికళ జవాబీయలేదు ఆమె అనుకొన్నది డబ్బు ప్రతీదీని? దానితో ఒకరి ఆత్మనుకూడా మరొకరు కొనవచ్చు

## 5

మందంగా ఆ మేడపైన గదిలో సంజచాయ లలముకొన్నాయ్ అందంగా ఒళ్ళువిరుస్తూ శశికళ లేచింది మంచం మీదినుంచి ఆమె జడలోని పుల్లలన్నీ నలిగిమంచంమీదరాలిపోయాయ్ ఆతపం ఆమె ముఖంమీది చెమటబిందువులలో చిన్నగా ప్రతిఫలిస్తోంది.

ఆమె గదంతా కలియజూచింది.

శృంగారవల్లికలతో నిండిన ఆ గదిలో ఆ రాత్రి ఆమె ఒక సరసుడి చేతిలో వ్రాలి కులకాలి మనస్సుచంపుకోవాలి

స్నానం చెయ్యడానికామె నడిచింది పరిశుభ్రతకనికాదు సరసుడి మనస్సు సంతోషపెట్టేలాగ అలంకరణకి

చీరెమడతలలో చిక్కుపడ్డపువ్వులు ఆమెను అసహ్యించుకొనికాబోలు ఆమెని వదలి నేలరాలుతున్నాయి. లీనంగాకాదు- అసహ్యంగా